క్లుప్తంగా

బోరుబావి పనులు ప్రారంభం



ఖానాపురం : మండలంలోని నాజీతండా శ్మశాన వాటికలో బోరుబావి పనులను ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ ప్రకాశ్ రావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్మశాన వాటికలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. సర్పంచ్ బాలకిషన్, ఎంపీటీసీ పూల్‌సింగ్, బూస అశోక్‌యాదవ్, శ్రీనివాస్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి బాలు, ముదును రమేష్, పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి



సంగెం: విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి సారయ్య అన్నారు. స్థానిక కేజీబీవీలో స్వయం పరిపాలన దినోత్సవం, పదవ తరగతి విద్యార్థినులకు 9వ తరగతి విద్యార్థినులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిలో 10/10 సాధిస్తే వ్యక్తిగతంగా బహుమతి ఇస్తామన్నారు.వందశాతం ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఎంఈఓ విజయ్‌కుమార్, ప్రత్యేకాధికారిణి నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

వరంగల్(పర్వతగిరి): పర్వతగిరి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు, ప్రశ్నాపత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 13న పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలోని విద్యార్థులకు పర్వతగిరి హైస్కూల్‌లో, 14న ఏనుగల్, కొంకపాక కాంప్లెక్స్ పరిధిలోని విద్యార్థులకు కొంకపాక హైస్కూల్‌లో, 15న ట్రైబల్ పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

పరామర్శ



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకురాలు జోగుల ఐలమ్మ భర్త కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. శ్రీధర్ వెంట నాయకులు రాయపురం కుమారస్వామి, నాంపెల్లి యాకయ్య, కొండేటి సత్యం, మోడెం కుమారస్వామి, మురారి కార్ బాస్కర్, మల్లెపాక దూడయ్య తదితరులు ఉన్నారు.

16 నుంచి కల్లెడ గుడిలో వార్షిక బ్రహ్మోత్సవాలు

వరంగల్(పర్వతగిరి): మండలంలోని కల్లెడ గుడిలో విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఈనెల 16 నుంచి 18 వరకు బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. అలాగే భూనీలా సమేత కొలను వేంకటేశ్వరస్వామి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుండి 25 వరకు నిర్వహించనున్నారు. 22న ఉదయం 8 గంటలకు 5 ఏళ్ల లోపు పిల్లలకు సామూహిక ఆయుష్ హోమం ఉచితంగా నిర్వహించనున్నారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

'భట్టి'వ్యాఖ్యలపై నిరసన

వరంగల్(పర్వతగిరి): శాసనసభలో మత్స్య కార్మిక సంఘాలపై ఎమ్మెల్యే భట్టి విక్రమార్క వ్యాఖ్యలను నిరసిస్తూ మత్స్యశాఖ, మెపా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిరసన చేపట్టారు. మెపా జిల్లా నాయకుడు పిట్టల రాజు మాట్లాడుతూ మత్స్యకార్మికుల మనోభావాలు దెబ్బతీసే విధంగా భట్టి మాట్లాడడం బాధాకరమన్నారు. ప్రభుత్వ వి. దానాలకు, 1964లో తీసిన జీఓ ఎంఎస్ 98కు విరుద్ధంగా, అనంతరామన్ కమిషన్ నివేదికను పూర్తిగా విస్మరించే విధంగా మాట్లాడడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, దేవరాజ్, సందీప్, సాంబరాజు, రమేష్, రాకేష్, అనిల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దయాకర్



లేబర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

నర్సంపేట : ఇటుక బట్టి కార్మికుల వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ, లేబర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భగా దయాకర్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వెయ్యి ఇటుకల తయారీకి రూ.1500 ఇవ్వాలన్నారు. లైట్ వెయిట్ ఇటుకలకు వెయ్యికి రూ.వెయ్యి అందించాలని, ప్రతీ కార్మికుడి కుటుంబానికి ఒక సిలిండర్ గ్యాస్ ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోతే ఈనెల 21 నుంచి సమ్మె నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొంరయ్య, నర్సయ్య, పెద్దసమ్మయ్య, జనార్ధన్‌బాబు, రవి, చిరంజీవి, రాజు, రమేష్, కుమారస్వామి, నర్సయ్య, రవి, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న హెచ్‌ఎం

వరంగల్(పర్వతగిరి): విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని హెచ్‌ఎం లింగమూర్తి అన్నారు. గోనె మల్లయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో జిల్లాస్థాయి 6వ స్థానంలో నిలిచిన బోయిని శివమణి, పరీక్షల్లో పాల్గొన్న తుపాకుల అన్వేషలకు ట్రస్ట్ తరపున నిఘంటువు, జ్ఞాపికను శుక్రవారం అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు అంతర్గత నైపుణ్యాలు వెలికి తీయడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అబ్దుల్ గఫార్, వాసవి, కుమారస్వామి, శ్వేత, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పూర్ణచందర్‌రావు,పాల్గొన్నారు.

గ్రామీణులకు వైద్యసేవలు అందించడమే లక్ష్యం



హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ రమేష్‌నాయక్

నెక్కొండ : గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని అలంకానిపేట పీహెచ్‌సీ పరిధిలో మరో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.20 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజన, సర్పంచ్‌లు మాదాసు అనంతలక్ష్మి, లావుడ్యా హరికిషన్, ఎంపీటీసీ కర్నూరపు శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, బీఆర్‌ఎస్ నాయకులు సూరం రాజిరెడ్డి గుంటుక సోమయ్య, మాదాసు రవి, దొనికెన సారంగపాణి, చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వరంగల్(పర్వతగిరి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమలపంతులు అన్నారు. మండలంలోని సోమారం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి రోగులను పరిశీలించి కళ్ల అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, రైతుబంధు కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, సర్పంచ్‌లు రాపాక రేణుకనాగయ్య, బానోతు వెంకన్న, మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వాహెద, మెడికల్ ఆఫీసర్ అర్చన, పాల్గొన్నారు.

మినీ బ్యాంకులా పొదుపు సంఘాలు



నివేదిక ప్రవేశపెడుతున్న గణకురాలు కళావతి

దుగ్గొండి: పేద ధనిక బేధం లేకుండా అందరూ కలిసి ఐక్యంగా ఉండి చిన్న పొదుపు సంఘాన్ని బ్యాంకుగా తీర్చిదిద్దుకోవడం మహిళా సమైఖ్యతా స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుందని పొదుపు సంఘాల సమితి అధ్యక్షురాలు వేమునూరి యాదమ్మ అన్నారు. మండలంలోని నాచినపల్లిలో భారతి మహిళా పొదుపు పరస్పర సహకార సంఘం 30వ వార్షిక సభ సంఘ అధ్యక్షురాలు శ్రీరామోజు రత్నకుమారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక ఆదాయ, వ్యయాల నివేదికను గణకురాలు బైరెడ్డి కళావతి సభలో చదివి వినిపించారు. సంఘంలో 775 మంది మహిళలు సభ్యులు ఉండగా రూ. 1.67 కోట్ల నిధులు ఉన్నాయన్నారు. ఒక్కో సభ్యురాలికి గరిష్టంగా రూ. 1.50 లక్షలు అప్పుగా ఇస్తున్నామన్నారు. అనంతరం యాదమ్మ మాట్లాడుతూ మహిళలంతా ఐకమత్యంగా కలిసిమెలిసి ఉంటూ కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఉప్పుల సుకన్య, సత్యవతి, మామిడాల నిత్యశ్రీ, కాసు మమత, జటబోయిన అనిత, పుచ్చకాయల జయమ్మ, దార మంజుల, మాధవి, పరమేశ్వరి, అనిత, కవిత పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి



అంగన్‌వాడీ పిల్లలతో మాట్లాడుతున్న శారద

నల్లబెల్లి : అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు సరైన పౌష్టికాహారాన్ని అందించాలని డీడబ్ల్యూఓ శారద అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. కలెక్టర్ గోపి ఆదేశాల మేరకు స్థానిక ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల భవనంలోకి మారుస్తామని తెలిపారు. దీంతో గర్భిణీలు, బాలింతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. పిల్లలను అంత దూరం పంపించలేమని చెప్పారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి తగుచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లలు, గర్భిణీలతో చర్చిస్తూ అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ఐసీడీఎస్ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ఆదర్శంగా ఉండాలని సూచించారు. ప్రీస్కూల్ టైంటేబుల్ పారదర్శంగా అమలు చేయాలన్నారు. తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలో భోజనం చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఏసీడీపీఓలు విద్య, ప్రేమలత, సూపర్ వైజర్స్ జాన్సీరాణి, శామలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశపాలన అంతానికి కదలిరండి



మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

గూడూరు: తెలంగాణలో కేసీఆర్ నిరంకుశ, నియంత, కుటుంబ పాలన అంతానికి భరోసా కల్పిస్తున్న బీజేపీతో ప్రజలంతా కలిసి రావాలని పార్టీ రాష్ట్ర నాయకుడు బద్దం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గుండెంగ గ్రామంలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ అధ్యక్షతన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రతీ నియోజకవర్గ కేంద్రాల్లో మీటింగ్‌లకు ఎక్కడికక్కడ కార్యకర్తలు హాజరై పార్టీని తెలంగాణలో పట్టు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, నాయకులు కొమురయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, మురళి, రాంబాబునాయక్, సురేందర్, రాజు పాల్గొన్నారు.

అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం చేయాలి



నర్సంపేట రూరల్ : ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద రైతులకు అకౌంట్‌లోకి డబ్బులు జమ కావాలంటే అకౌంట్ నెంబర్‌కు ఆధార్‌ను తప్పనిసరిగా లింక్ చేయాలని నర్సంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ అన్నారు. పట్టణంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్‌తో కలిసి వివరించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ ఖాతాకు ఆధార్ నంబర్ లింకు లేని ఖాతాలకు పీఎం కిసాన్ డబ్బులు రావడం లేదన్నారు. ఎవరైనా రైతులు పీఎం కిసాన్ లబ్ధిని పొందుతున్నారో, వారు తక్షణమే బ్యాంక్ అకౌంట్‌ల ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి



రాయపర్తి : ఏ వ్యాపార రంగాల యాజమాన్యాలైన పారదర్శక సేవలందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక ఫ్యూయల్ పెట్రోల్‌బంక్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మనావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి ఉపసర్పంచ్

చెన్నారావుపేట: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సుజాత రాంచందర్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సంగెం: మండలంలోని కృష్ణానగర్, ఎల్గూర్‌రంగంపేటలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ కళావతి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొడారి మోహన్, పోతుల ప్రభాకర్, ఎంపీటీసీలు బొమ్మ పావని, బానోత్ పద్మ, ఉపసర్పంచ్‌లు ఓదెలు, కొమురయ్య, నాయకులు యుగేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భగీరథ నీరు నిలిపివేత

ఖానాపురం : నర్సంపేట నియోజకవర్గ పరిధిలో ఈనెల 13 నుంచి 15 వరకు మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపివేయనున్నట్లు భగీరథ డీఈ ప్రదీప్‌కుమార్, ఏఈ సతీష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ పాలేరులోని ఇంటెక్‌వెల్ మెయింటెనెన్స్ పనుల కోసం డబ్ల్యూటీపీ (ఫిల్టర్ బెడ్)ను ఆపి వేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటిఎద్దడి లేకుండా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు.

ఆదివాసీల అభివృద్ధికి పాటుపడాలి



దొరవారితిమ్మాపురంను సందర్శించిన బీఎస్పీ నాయకులు

గూడూరు : ఏళ్ల నాటి నుంచి దట్టమైన అడవిలో జీవనం గడుపుతున్న దొరవారితిమ్మాపురం గ్రామాభివృద్ధికి, ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. మండలంలోని మట్టెవాడ శివారు దొరవారితిమ్మాపురం గ్రామాన్ని శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దార ప్రసాదరావు, తోకల నాగరాజు, హేమంత్, సీత, కృష్ణ, ఎర్రమ్మ, పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో అసంపూర్ణ హక్కుపత్రాలు

- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇచ్చిన హక్కు పత్రాలతో పోడు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడారు. పోడు భూముల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. హక్కు పత్రంలో చూపించిన ఫారెస్టు బ్లాక్ వేరు, లైంగిట్యూడ్, ల్యాటిట్యూడ్‌లు వేర్వేరుగా ఉన్నాయన్నారు. దీంతో ఆ ప్రాంతాల్లో కరెంటు తీసుకోవాలన్నా, బోర్లు వేసుకోవాలన్నా ఇబ్బందికర పరిస్థితి నెలకొంటుందన్నారు. అధికారులు, పోడురైతుల మధ్య సమన్వయం లేకుండా పోతుందన్నారు. రైతుల సమ్మతితో పునఃపరిశీలన చేసి సమస్యలకు పరిష్కారం చూపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలోని 68 గ్రామాల్లో తానే స్వయంగా పాల్గొని పరిశీలించడం జరిగిందన్నారు. పోడు రైతులు పలు వినతులను కలెక్టర్లు, డీఎఫ్‌ఓలకు సైతం అందించారు. సీఎం కేసీఆర్ హయాంలో ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా హక్కు పత్రాలు రాబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పెద్ది అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో సమస్యలు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు ఎవరైతే పోడు భూములు సాగు చేసుకుంటున్నారో వారికి భూములు అందజేస్తామన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలి



తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వర్ధన్నపేట : ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ) జిల్లా సహాయ కార్యదర్శి పనసా ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని నల్లబెల్లిలో ఉన్న ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించి పేదలకు పంచాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లబెల్లిలో 95/ఎ, 95/బి8, 95/సి 96 సర్వేనంబర్లలో ప్రభుత్వ భూమి రెండున్నర ఎకరాలు ఉందన్నారు. ఈ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునే ప్రమాదముందన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ పేదల విన్నపాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పేదలకు ఇంటి స్థలాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కడమంచి యాదగిరి, ఆరెల్లి ప్రభాకర్, గోశాల భిక్షపతి, సాతుపెల్లి ఉప్పలయ్య, ఆరెల్లి యాకయ్య, కొండేటి రామకృష్ణ, తాటికాయల యాకాంత పాల్గొన్నారు.

పప్పుదినుసు పంటలను సాగు చేసుకోవాలి



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్

చెన్నారావుపేట : రైతులు పప్పుదినుసు పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కర్నూరపు అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని అమీనాబాద్‌లోని రైతు వేదికలో శుక్రవారం ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కువ మొత్తంలో పప్పు దినుసులు సాగు చేసుకోవాలని, వాటి నివారణకు చేపట్టాల్సిన సలహాలు, సూచనలు రైతులకు అందించారు. రైతులు పీఎం కిసాన్ కోసం ఆధార్‌ను అనుసంధానం చేసుకోలేదని, వాటి సమాచారం ఏఈఓలకు అందించి అనుసంధానం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురహరి రవి, ఏటీఎం జ్యోతి, బీటీఎం త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను గురుకులాల్లో చేర్పించాలి



ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

వరంగల్(పర్వతగిరి): నిరుపేద మైనార్టీ విద్యార్థులను గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, ఎంపీపీ కమలపంతులు, రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ అన్నారు. వర్ధన్నపేట మైనార్టీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల కోసం శుక్రవారం తురుకల సోమారంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో చదివే ఒక్కో విద్యార్థిపై రూ.1.25 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం గురుకులాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాపాక రేణుకనాగయ్య, బానోతు వెంకన్న, మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వాహెద, గురుకుల పాఠశాల బాధ్యులు శివాజీ, వెంకన్న, పాల్గొన్నారు.

మండలంలో ఎక్సైజ్ శాఖ దాడులు



మల్లయ్యను పట్టుకున్న ఎక్సైజ్ సీఐ పవన్

సాక్షి ఎఫెక్ట్..

సంగెం : మండలంలో ఎక్సైజ్ శాఖ అధికారులు గుడుంబా తయారీ, విక్రయకేంద్రాలపై దాడులు నిర్వహించారు. శుక్రవారం 'పల్లెల్లో గుడుంబా ఘాటు' అనే శీర్షికన సాక్షిలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు మండలంలోని గవిచర్ల, ఆశాలపల్లి, సంగెం, కాపులకనిపర్తి, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. సంగెంలో రాయపురం మల్లయ్య వద్ద 10 లీటర్ల గుడుంబాతో పాటు టీవీఎస్ ఎక్సెల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పవన్ తెలిపారు. గతంలో మల్లయ్య తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయి ఉండగా మళ్లీ గుడుంబా విక్రయిస్తున్నందున అతనిపై బైండోవర్ ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గుడుంబా తయారు చేసి అమ్మి ప్రజల ప్రాణాలు హరిస్తున్న వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.

'రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం'



మాట్లాడుతున్న సాంబమూర్తి

ఆత్మకూరు : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింత సాంబమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తున్నారని చెప్పారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి, కార్నర్ మీటింగ్స్ కన్వీనర్ గురిజాల శ్రీరాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇర్సడ్ల సదానందం, ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌టీఐ కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్‌కుమార్, ఓబీసీ సెల్ కన్వీనర్ సదానందం, బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, కిసాన్ సెల్ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, బయ్యి పైడి ఆచార్య తదితరులు పాల్గొన్నారు.